# కప్పలను మోసిన పాము కథ





అనగనగా ఒక పాడుపడిన ఉద్యానవనంలో మందవిషం అని ఒక ముసలి పాము ఉండేది. అది ముసలిది అవటం చేత ఆహారం సంపాదించుకోవటానికి శక్తి లేక అక్కడే ఉన్న చెరువు దగ్గర పడి ఉండేది.

ఒక రోజు ఒక మండూకం , అలా పడి ఉన్న పాముని చూసి "ఆహారం వెదుక్కోకుండా అలా పడి ఉన్నావు ఎందుకు ?" అని అడిగింది. అప్పుడు ఆ ముసలి పాము " నేను యవ్వనంలో ఉన్న రోజుల్లో కౌండిన్యుడి కొడుకు అయిన సుశీలుడిని కరిచాను. ఆ అబ్బాయి చచ్చిపోయాడు. అప్పుడు కౌండిన్యుడు - - ఈ రోజు నుంచి కప్పలను మోస్తూ తిరుగు అని నన్ను శపించాడు . అప్పటినుంచి ఇలా పడి ఉన్నాను" అని చెప్పింది.

అది నిజమే అని నమ్మిన ఆ పిచ్చి మండూకం , ఆ వార్తని జాలపాదుడు అనబడే మండూకరాజుకి చేరవేసింది. అప్పుడు జాలపాదుడు ఆ పాము దగ్గరికి వచ్చి , ఆ పాముని మెచ్చుకుని దాని వీపు మీదకి ఎక్కింది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పాము దానిని మోస్తూ చిత్ర విచిత్ర రీతుల్లో నడుస్తూ కాసేపు ఊరేగించింది.

ఇదేదో బాగుంది అనుకుని ఆ మండూకరాజు తర్వాత రోజు కూడా వచ్చేటప్పటికి , కదలకుండా పడి ఉన్న పాముని చూసి " యేమయింది ఇవ్వాళ్ళ నీకు " అని అడిగింది.

అప్పుడు మన పాము " తిండి లేదు కనక బలహీనంగా ఉంది" అని చెప్పింది. అప్పుడు మన పిచ్చి మండూక రాజు "నీ ఆకలికి సరిపడేటట్లు నా రాజ్యంలోని కప్పలని తిని నన్ను చక్కగ మోస్తూ ఉండు" అని ఆజ్ఞాపించింది.

పాము "ఆహా- మహాప్రసాదం" అని తనకి కావలసినన్ని కప్పలని తింటూ రోజు చక్కగా పొట్ట నింపుకునేది. కొన్ని రోజులకి ఉన్న కప్పలన్నీ అయిపోగా చివరికి మండూకరాజుని కూడా భక్షించింది.

Keywords: Telugu Sahityam, Telugu lo chinna pillala kathalu, bala sahityam, kappa lanu tinna pamu, kappa pamu katha , neeti kathalu, telugu lo bala sahityam

www.maganti.org Vamsi M Maganti contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com